**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

మచిలీపట్నం,
**తేది : 27 జనవరి, 2019.**

## ఆర్టీసి కార్మికులకు సిపిఐ(యం) మద్దతు

ఎపియస్ ఆర్టీసిలోని కార్మిక సంఘాలన్నీ ఐక్యంగా ఆర్టీసి పరిరక్షణకోసం, తమ న్యాయమైన డిమాండ్ల సాధనకోసం, తమ న్యాయమైన డిమాండ్ల సాధనకోసం చేస్తున్న ఉద్యమానికి భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ పూర్తి మద్దతు ప్రకటిస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం కార్మిక సంఘాలతో సంప్రదింపులు జరిపి ఆమోదయోగ్యమైన ఒప్పందానికి రావడానికి చొరవ చూపాలని డిమాండ్ చేస్తున్నది.

ఆర్టీసికి బడ్జెట్‌లో తగిన కేటాయింపులు జరిపి నష్టాలను భర్తీ చేయాలని, కార్మికుల వేతన సవరణకు మార్గం సుగమం చేయాలని, కార్మికులపై అనవసర వేధింపులు లేనివిధంగా నిబంధనలను సవరించాలని, ప్రయివేటు ఆపరేటర్లకు విచ్చలవిడిగా ఇచ్చిన అనుమతులు రద్దుచేసి తగు విధంగా కట్టడి చేయాలని ఆర్టీసి కార్మిక సంఘాలు కోరుతున్నాయి. ఈ డిమాండ్లు సహేతుకమైనవి. ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడంతో కార్మికులు నిరవధిక సమ్మెకు సిద్ధపడుతున్నారు. ఇప్పుడైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సామరస్య పరిష్కారానికి ముందుకు రావాలి.

ఆర్టీసి కార్మికుల న్యాయమైన పోరాటానికి సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ తన సంఘీభావం తెలుపుతున్నది. తక్షణం కార్మిక సంఘాలతో చర్చలు జరిపి సమ్మె నివారించాలని కోరుతున్నది.

## 104 సమ్మెను తక్షణం పరిష్కరించాలి

రాష్ట్రవ్యాపితంగా 104 మెడికల్ సర్వీసులలో పనిచేస్తున్న కార్మికులు గత నాలుగు రోజుల నుండి సమ్మె చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అందాల్సిన అత్యవసర వైద్య సహాయం నిల్చిపోయింది. పిఎఫ్ చట్ట ప్రకారం యాజమాన్యం వాటాను యాజమాన్యం చెల్లించాలి. అలా కాకుండా యాజమాన్యం చెల్లించాల్సిన వాటాను కూడా కార్మికుల వేతనంలో కోత కోస్తూ వుండడం వల్లే ఈ సమ్మె అనివార్యం అయింది. అనేక నెలలుగా ప్రభుత్వం దృష్టికి కార్మిక సంఘాలు తెస్తున్నా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ చట్టాన్ని అమలు చేయుటకు చర్యలు తీసుకోలేదు. దీంతో సమ్మె అనివార్యమైంది. తక్షణం ఈ వైద్య సర్వీసులను ప్రజలకు అందించేందుకు ప్రభుత్వం చొరవ తీసుకొని సమ్మెను పరిష్కరించుటకు ముందుకు రావాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి